

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 26, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


# నేరాల నియంత్రణలో సూర్యాపేట జిల్లా పోలీస్ పని తీరు బాగుంది

## - తెలంగాణ పోలీస్ దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ - మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం

## - ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి






సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్, పోలీస్ ఫిట్నెస్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి ప్రారంభించారు. ముందుగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పోలీసు గౌరవ వందనంతో ముఖ్యఅతిథికి స్వాగతం తెలిపినారు. అనంతరం నూతనంగా నిర్మించిన పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్, పోలీస్ ఫిట్నెస్ సెంటర్, సీసీటీవీ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లను రాష్ట్ర మంత్రివర్యులు ప్రారంభించారు. అనంతరం సమావేశ మందిరం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులతో మాట్లాడారు. ముందుగా జిల్లా ఎస్పీ నర్సింహ మాట్లాడుతూ నేరాల నిర్మూలనలో, శాంతిభద్రతల రక్షణలో పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాల గురించి ముఖ్య అతిథి గారికి వివరించారు. జిల్లా పోలీస్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో శాంతియుత వాతావరణం అందించడంలో జిల్లా పోలీస్ శాఖ నిర్విరామంగా కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో నమోదవుతున్న నేరాలు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాలు, కాలనీలు, విద్యాసంస్థల్లో తిరుగుతూ సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ పౌరులు సత్ప్రవర్తనతో నడుచుకోవాలని వివరిస్తున్నాము, రోడ్డు భద్రత పట్ల జిల్లా పోలీస్ శాఖ తీసుకున్న ప్రత్యేక ప్రణాళికలతో 20 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించాము అన్నారు. పోలీసు సిబ్బంది హెూమ్ గార్డ్ నుండి ఎస్పీ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేస్తున్నారని అత్యాధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని నేరాలను నియంత్రిస్తున్నామని ఈ సంవత్సరం 36 శాతం తీవ్ర నేరాలు తగ్గించాము అన్నారు. సైబర్ మోసాలు తగ్గించాం. గంజాయి నివారణలో పటిష్టంగా పని చేస్తున్నాము. మహిళా భద్రత పట్ల షీ టీమ్స్ పటిష్టంగా పనిచేస్తున్నాయని వివరించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు ప్రజలకు సేవలు అందించడంలో జిల్లా పోలీసు నిరంతరం కృషి చేస్తుంది. శాంతియుత పరిపాలన అందించడంలో ఎక్కడ తగ్గకుండా పని చేస్తున్నాము అని ఎస్పీ తెలిపినారు. పోలీసు సంక్షేమంలో భాగంగా, ఆరోగ్యం కాపాడడంలో ఈరోజు సెంటర్ క్యాంటీన్ ఏర్పాటు చేశాము. పోలీస్ ఫిట్నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేశాము అని ఎస్పీ వివరించారు. జిల్లాలో ఉన్న సీసీ కెమెరాల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం ద్వారా జిల్లా వ్యాప్తంగా నేరాల నిర్మూలన కోసం జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని మంత్రికి తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు సంక్షేమంలో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేయడం, ఫిట్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అభినందనీయమని జిల్లా ఎస్పీని అభినందించారు. ఈ క్యాంటీన్ ద్వారా పోలీస్ సిబ్బందికి హెూమ్ గార్డ్ నుండి డిసిఆర్‌బి, డిఎస్పీ వరకు ఆర్థిక పరంగా నెలకు సగటున 3 నుండి 5 వేల రూపాయల వరకు ఆదామవుతుందని మంచి అంశం అని అన్నారు. జిల్లా పోలీస్ సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడానికి అయినా ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ మిగతా 3లో

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను తక్షణమే మొదలుపెట్టాలి

## - నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడులో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను తక్షణమే మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ డబ్ల్యు ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె మునుగోడు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ భారతి దరఖాస్తులు, భూములకు సంబంధించిన సమస్యలు, దరఖాస్తుల పరిష్కారం, తదితర వివరాలను తహసిల్దార్ నరేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కానందున అక్కడినుండే ఈ డబ్ల్యు ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే పాఠశాల నిర్మాణ పనులను మొదలు పెట్టాలని ఆదేశించారు. స్థలానికి సంబంధించిన అడ్వాన్స్ పొజిషన్ వివరాలను జిల్లా కలెక్టర్ చండూర్ ఆర్డీవో శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలకు వెళ్లే రహదారి, పరిసరాలను పరిశీలించారు. ఆమె వంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి ఆర్. ఐ సిహెచ్.వంశీ కుమార్, సర్వేర్ నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

# భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

వివరాలు 8లో



# మాతృభాష, సంస్కృతికి విద్యార్థి దశ నుంచే బీజం పడాలి

## - మాతృ భాషను కాపాడుకోవాలి

## - శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో

"తెలంగాణ భాష సమగ్ర పరిశీలన " గ్రంథాన్ని ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డితో కలిసి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం గుత్తా మాట్లాడుతూ మాతృభాష, సంస్కృతికి విద్యార్థి దశ నుంచే బీజం పడాలని, కానీ ప్రస్తుత సమకాలీన పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయన్నారు. గురువారం అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో తెలంగాణ భాష సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య గంటా జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన " తెలంగాణ భాష సమగ్ర పరిశీలన " గ్రంథాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డితో కలిసి ఆ గ్రంథాన్ని గుత్తా సురేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మిగతా 3లో

## సుజనకుమార్ ఆత్మకు శాంతి చేకూరాలి

### - బొల్లం మల్లయ్య యాదవ్



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని విజయ రాఘవపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ సోమపంగు సైదులు కుమారుడు సోమపొంగు సుజనకుమార్ యాక్సిడెంట్ వల్ల అకాల మరణంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ గురువారం వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, మునగాల మండల అధ్యక్షుడు తొగరు రమేష్, కోలా ఉపేందర్, నాగిరెడ్డి, ఎల్వీ రామయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేసిన కేదారి గౌడ్



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రానికి చెందిన మారోజు జయమ్మ, గడ్డం లక్ష్మి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ పరామర్శించి ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెమిల మహేందర్ గౌడ్, వెంకన్న, రంగాచారి, కోటయ్య, కృష్ణ, అవినాష్, నాని, ప్రశాంత్, ప్రవీణ్, మధు, గణేష్, ఈశ్వర్, భాను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు చేతుల మీదుగా ప్రసాద్‌కు అవార్డు ప్రదానం



ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ సమాజ సేవలో విశేష కృషి చేస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రస్తుతం కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నప్పటికీ, ఆయన స్థాపించిన సైనిక గ్రూప్ ద్వారా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, షూస్, శిక్షణ అందిస్తున్నారు. ఇప్పటి వరకు ఆయన సేవలతో 8,000 మంది యువతకు సహాయం చేయగా, అందు లో 175 మందికి పోలీస్ ఉద్యోగాలు రావడానికి మార్గదర్శకత్వం అందించారు. ఈ విశిష్ట సేవలను గుర్తించి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఆయనకు స్థానం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు హరీష్ రావు స్వయంగా బండారి ప్రసాద్ ముదిరాజ్‌కు అవార్డు జ్ఞాపికను అందజేసి అభినందించారు.యువత ఇలాగే దేశ సేవలో ముందుకు రావాలని, ఇలాంటి మరెన్నో గౌరవాలు అందుకోవాలని హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో ఆటవిక అరాచక పాలన

### తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా ఎర్రనాయక్



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండలంలో కొత్తపేట సాయి సిద్దు అనే గిరిజన యువకుడిని ఇంటి నుండి పోలీసులు తీసుకెళ్లి స్టేషన్‌లో దారుణంగా కొట్టడం చట్టరీత్యా నేరమని ఆయన చేసిన తప్పులు ఏమైనా ఉంటే కేసు పెట్టి రిమాండ్ పంపాలని కొట్టడం నేరమని దీనికి పాలక ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా ఎర్రనాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం యూరియా లారీ పక్కదోవ పట్టించే విషయంలో గిరిజన నాగు నాయక్ పోలీస్ ను రాజకీయ కోణంగా చిత్రీకరించి గిరిజన మనోభావాలను దెబ్బ తీసే విధంగా మాట్లాడడం అదేవిధంగా అడవిదేవులపల్లి మండలంలో యూరియా కోసం పాతులోతు దస్లి అనే గిరిజన మహిళ లైన్లో నిలబడి తోపులాటలో స్పృహతప్పి పడిపోయి మరణించడం చాలా బాధాకరమైన విషయం దీనికి ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణమని వారన్నారు. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులను వారి ఆధీనంలో పెట్టుకుని వారికి ఇష్టం వచ్చిన వారిని మాత్రమే పనిచేయాలని ప్రజాప్రతినిధులు అధికారులకు హుకుం జారీ చేస్తున్నారు. దీనివలన ఈ ప్రాంత సామాన్య గిరిజన ప్రజానికం చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ, ఇతర అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధుల వత్తడుల మేరకు తట్టుకోలేక సామాన్య ప్రజలకు ఇబ్బంది పెట్టే పరిస్థితులు కనబడతా ఉంది. అధికార యంత్రాంగం ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ పనిచేయడం సరికాదని వారు హెచ్చరించారు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజా ప్రతినిధులు అధికారులను నీతి నిజాయితీగా ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేటట్లుగా పనులు చేయాలని వారు తెలియజేయాలని పని చేయని అధికారులపై యాక్షన్ తీసుకొని సామాన్య ప్రజలకు న్యాయం చేసేటట్లుగా చేయాలని తెలియజేయడం జరిగింది. చేయని యెడల గత ప్రభుత్వం అవలంబించిన విధానమే ఈ ప్రభుత్వం అవలంబిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వాన్ని పడుతుందని భవిష్యత్తులో ఇలాగే గిరిజన ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే జరగబోయే ప్రజా తిరుగుబాటుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది అని గిరిజన సంఘం తీవ్రంగా హెచ్చరిస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్ పాపా నాయక్ తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, మాలోత్ వినోద్ నాయక్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బి నాగేశ్వరరావు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కాంతారావు, హనుమంతు నాయక్, విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బునాదిగాని కాల్వ భూ సేకరణకు తక్షణమే

# 16కోట్ల 70 లక్షలు రైతులకు ఇవ్వాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : బునాదిగాని కాల్వ భూ సేకరణకు 16కోట్ల 70 లక్షలు తక్షణమే రైతులకు ఇవ్వాలని సిపిఎం సీనియర్ నాయకులు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతి కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ప్రతినిధులు కాలువ వెడల్పు నిర్మాణం ఆగిన పాటిమట్ల దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బునాదిగాని కాల్వ 98 కిలోమీటర్ల నిర్మాణం ద్వారా 14 వేల ఎకరాల ఆయకట్టు కలిగిన 6000 చెరువులు నింపుతూ, 20,500 ఎకరాలు సాగు నీటి పారుదల లక్ష్యం నెరవేరుతుంది అన్నారు.బునాదిగాని కాల్వ పూర్తి చేయడానికి 269 కోట్ల రూపాయల అనుమతి లభించిందని దీనిలో భూసేకరణకు 70 కోట్లు, మిగతావి కాల్వ తవ్వకం, మిగతా పనులకు కేటాయించినట్లు తెలిపారు. ఈ కాల్వ పాటిమట్ల వరకు తవ్వకం జరిగిందని రైతులకు ఇవ్వాల్సిన పరిహారం ఇవ్వక పోవడం వలన కాలువ తవ్వడం ఆగిపోయిందన్నారు. ఇక్కడ నుండి ప్రారంభించాలంటే 16 కోట్ల 70 లక్షలు రైతులకు పరిహారం చెల్లించుటకు వీలుగా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూసినదికి సుమారు 11 కత్వలు ఉండగా ఎడమ వైపున మక్త అనంతారం దగ్గర కత్వ నుండి బీబీనగర్, వెంకిర్యాల, సోమారం, భువనగిరి మండలం, వలిగొండ మండలం పహిల్వాన్ పురం గాడి బావి దగ్గర బునాదిగాని కాల్వ చెరువు వరకు 48 కిలోమీటర్లు, కాటేపల్లి, పులిగిల్ల, ఆత్మకూరు (ఎం), సర్వపల్లి, తిమ్మాపురం, పోసానికుంట, రహీంఖాన్ పేట, ఖప్రాయపల్లి, రాగిబావి, పనకబండ, ముషిపట్ల, ఆరెగూడెం, మోత్కూర్, కొండగడప, పాటిమట్ల, రేపాక, ఆజీమ్ పేట, కమ్మగూడెం నక్కల వాగు నుండి ధర్మారం చెరువు వరకు కాలువ ప్రవాహం ఉంటుందని, బునాది కాల్వ నుండి ధర్మారం చెరువు వరకు 50 కిలోమీటర్లు నిర్మాణం ఉంటుందన్నారు. మక్త అనంతారం కత్వ నుండి బీబీనగర్, భువనగిరి, ఆత్మకూరు, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాల పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు నింపుతూ 98 కిలోమీటర్ల బునాదిగాని కాల్వ నీటి ప్రవాహం ఉంటుందని ఈ బునాది కాల్వలో 55 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండేదని, 355 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండాలని కాలువల వెడల్పు చేస్తున్నారన్నారు. కాలువలను పేస్ 1లో 33 ఫీట్లు, పేస్ 2లో 25 ఫీట్లు, పేస్ 3 లో 15 ఫీట్లు సుమారుగా వెడల్పు చేస్తున్నారన్నారు. బునాది గాని కాల్వకు సంబంధించిన మొత్తం 269 కోట్లు తక్షణమే విడుదల చేసి ఈ ప్రాంతం సస్య శ్యామలం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు అంజయ్య, రాచకొండ కనకయ్య, కురిమేటి సోమయ్య, అన్నవరం నారాయణ, మెతుకు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవాభావాలను పెంపొందించుకోవాలి

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు సేవాభావాలను పెంపొందించుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 ఆధ్వర్యంలో జలాల్పురం గ్రామంలో రెండవ రోజు వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని కళాశాలకు మంచి ఫలితాలు తీసుకురావాలని ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ బి.సురేష్ రెడ్డి వాలంటీర్లు చేపట్టవలసిన వివిధ కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి,గోరంటి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ సెక్రెటరీ నవీన్, ఆగయ్య గౌడ్, గోరంటి వినయ్ రెడ్డి, గోరంటి ప్రదీప్ రెడ్డి, కేసారం సురేందర్ రెడ్డి, నక్క శ్రీనివాస్ రెడ్డి, దర్శన్ రెడ్డి, రావుల అనిల్, పాక రాజు, గుండ్ల మహేష్, గ్రామ పూర్వ విద్యార్థులు మహంకాళి వంశీ, ఆకాష్ బృందం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్ గారు, అధ్యాపకులు తులసి, రాజేశ్వరమ్మ,శివ శంకర్ గౌడ్, వెంకటేష్, వెంకట్ రెడ్డి, రేణుకాదేవి, స్వాతి, చందన, ప్రవీణ్ కుమార్. ప్రోగ్రాం ఆఫీసర్స్ జ్యోతి సాయి వర్ధన్‌లు పాల్గొన్నారు.



# ఘనంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

చండూరు, మేజర్‌న్యూస్ : జనసంఘ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ క్రమశిక్షణ సమయపాలన కలిగిన నేతగా పార్టీ అభివృద్ధి కోసం పటిష్టమైన పునాదులు వేశారని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఏకాత్మమాతవతా వాదంతోనే మానవజన్మ పరిపూర్ణమవుతుందని, చిట్టచివరి పంక్తిలో కూర్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలితాలు అందించినప్పుడే దేశం పురోగతి సాధించినట్లన్న దీన్ దయాళ్ జీ మాటలు స్ఫూర్తి దాయకమన్నారు. అంత్యోదయ స్ఫూర్తితో దీన్ దయాళ్ జీ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిఎస్టీ తగ్గింపు చేసి దేశ పౌరుల సంక్షేమానికి పాటుపడుతున్న భారత ప్రధాని నరేంద్ర మోదీజీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. సేవాపక్షంలో భాగంగా స్థానిక బస్టాండ్ సమీపంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, కళ్ళెం సురేందర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, పులకరం నాగరాజు, పల్లెగోని చంద్రమౌళి, కోశాధికారి మంచుకొండ సాగర్, బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, దోటి కిరణ్, గన్నవరం నాగరాజు, పున్న అరుణోదయ, కారింగు శంకరయ్య, కారింగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి,బిజెపి నాయకులు దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దీన్‌దయాళ్ ఆశయాలను ముందుకు తీసుకవెళ్తామని, సమసమాజం కోసం పోరాడుతామన్నారు. కార్యక్రమంలో బాల వెంకటేశ్వర్లు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, గుండ్రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, కాలం నాగయ్య, ఉరిమళ్ల రామ్మూర్తి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెరకు రాము, ఎంకులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ పథకాలు అందాలనే ధ్యేయంతో పనిచేసిన మహానీయులు పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ అని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్‌రెడ్డి, సింగు శంకర్‌రెడ్డి, బట్టి రమేష , రేపాక లింగస్వామి, రాజయ్య, లింగస్వామి, నరసింహా, అశోక్,మహేష్, వీరేష్, వేణు, శంకర్,సింహాద్రి, గణేష్, నాగరాజు, మల్లేష్,శివకుమార్, కిరణ్, మృత్యుంజయ్ పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సూర్యాపేట జిల్లా పోలీస్ పని తీరు బాగుంది

*(మొదటిపేజీ తరువాయి)*

అమలు చేస్తున్న పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం అద్భుతమైన కార్యక్రమము అని దీని ద్వారా ఫలితాలు వస్తున్నాయని జిల్లా ఎస్పీని, పోలీస్ సిబ్బందిని మంత్రి అభినందించారు. తెలంగాణ పోలీసు దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ అని, తక్కువ జీతాలు ఉన్నప్పటికీ 24 గంటలు పనిచేస్తూ సమాజానికి పండగల సమయంలో, ఇతర సమయాల్లో నిరంతర భద్రత కల్పిస్తున్నారని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీస్ శాఖ ప్రతిష్టంగా పనిచేస్తూ 20% నేరాలను తగ్గించడం చాలా మంచి అంశమని రోడ్డు ప్రమాదాలు నిర్మూలించడం కోసం పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు ప్రభుత్వం కృషి చేస్తుంది, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి, మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి అని పోలీసు శాఖను ఆదేశించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వ కఠినంగా వ్యవహరిస్తుంది దీనిని ఎక్కడ కూడా ఉపేక్షించవద్దు అని తెలిపినారు. నకిలీ విత్తనాలు రైతులకు చెరవద్దు, సరిహద్దు చెక్ పోస్టలను సమర్థవంతంగా నిర్వర్తించాలి అన్నారు. నేరాల నివారణలో ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులతో ముందుకు వెళ్ళాలి దీనికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. మద్యంమత్తులో వాహనాలు నడిపితే అలాంటి వారిని విపక్షించవద్దని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇసుక, పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేయాలని ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడ కూడా రాజీపడకుండా పని చేయాలని అన్నారు. పోలీసు త్యాగాలను గౌరవిస్తాను సమాజంలో గౌరవం దక్కేలా కృషి చేస్తాం అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ మరియు పోర్ట్ వాల్ కట్టించడానికి 30 లక్షల మంజూరు చేయిస్తాం అన్నారు. ఈ కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, ఎస్పి నరసింహ, అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్‌బి డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రామారావు, సూర్యాపేట పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటయ్య, నాగారం సిఐ నాగేశ్వరరావు, పట్టణ ప్రముఖులు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్, రైతు కమీషన్ సభ్యులు పాల్గొన్నారు. ఆర్ఎస్ఐలు సాయిరాం, సురేష్, అశోక్, రాజశేఖర్ ఉన్నారు.

# మాతృభాష, సంస్కృతికి విద్యార్థి దశ నుంచే బీజం పడాలి

*(మొదటిపేజీ తరువాయి)*

మాట్లాడుతూ" చిన్న నాటి నుంచే పిల్లలకు మాతృభాష దూరమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాతృభాష తెలుగులో మాట్లాడాలని పిల్లలను గద్దించి చెప్పే పరిస్థితులు నేడు వచ్చాయని ఆయన అభిప్రాయపడ్డారు. పాఠశాలల ప్రాంగణాల్లో, ఉపాధ్యాయులతోనే మాతృభాష పరిరక్షణ సాధ్యమవుతుందని ఆయన అన్నారు. భాషా, సంస్కృతి లేనప్పుడు గురు శిష్యులు, తల్లిదండ్రులు పిల్లల మధ్య కూడా బంధాలు కృత్రిమంగా మారుతున్నాయని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 18 లక్షల ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, ప్రైవేట్ పాఠశాలల సంఖ్య 36 లక్షలు ఉన్నాయని, దీన్ని బట్టి మాతృభాష పరిరక్షణ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ" తెలుగు భాష తెలంగాణ ప్రాంతంలోనే పుట్టిందని, ఆంధ్రప్రదేశ్‌లో కాదని అన్నారు. శాతవాహనుల కాలం నుంచి చివరి నిజాం వరకు తెలుగు భాష ఉందని, అయితే తెలంగాణ ప్రాంతంలో ఉర్దూ ప్రభావం ఉండడం వల్ల యాస మారిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ భాషను అపహాస్యం చేశారని అన్నారు. ప్రముఖ కవి అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

రామన్నపేట,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని పల్లివాడ గ్రామపంచాయతీలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగను పురస్కరించుకుని మాజీ సర్పంచ్ కల్లూరి నాగేష్, పిఏసిఎస్ డైరెక్టర్ కల్లూరి సైదమ్మ దంపతులు నూతన వస్త్రాలను గురువారం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలను పరిశుభ్రం చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు.పారిశుద్ధ్య కార్మికులు నూతన వస్త్రాలను అందచేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు నర్సయ్య, మత్స్యగిరి, సైదులు, ఇస్తారమ్మ, అలివేలు, పూలమ్మ, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి మత్స్యగిరి, లక్ష్మణ్, నర్సింహా, రమేష్,స్వామి, మహేష్ పాల్గొన్నారు.

# ఎంబీబీస్ సీటు సాధించిన నగేష్

గుండాల, మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని వెల్మజాల గ్రామానికి చంఎదిన జోలం పాండుస్వరూప దంపతుల కుమారుడు నగేష్ రాష్ట్ర స్థాయిలో 2028 ర్యాంకుతో ఎంబీబీఎస్ సాధించడం జరిగింది. చదువుకు పేదరికం అడ్డుకాదని తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఎంబీబీఎస్ సీటు సాధించిన నగేష్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో వచ్చిన ఎంబీబీఎస్ ర్యాంకుతో భ ద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు వచ్చింద ని తెలిపారు. శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ తోటకూరి పాండుకృష్ణ, ప్రిన్సిపల్ తోటకూరి స్వప్న,ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తహసీల్దార్ కార్యాలయానికి ఇన్వర్టర్ బహుకరణ

పాలకవీడు,మేజర్‌న్యూస్ః మండలంలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన గజ్వేల్లి వెంకటేశ్వరరావు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.30వేల విలువ చేసే ఇన్వర్టర్‌ను మండల తహసీల్దార్ కార్యాలయానికి గురువారం అందచేశారు.ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కమలాకర్ తమ కార్యాలయ అసవరాన్ని గుర్తించి ఇన్వర్టర్‌ను అందచేసిన దాత వెంకటేశ్వరరావువు కార్యాలయ సిబ్బందితో కలసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, సిపిఎం మండల కార్యదర్శి అనంతప్రకాష్, సుజన్‌కుమార్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ః మండలంలోని జానలదిన్నె గ్రామంలో రూ.20లక్షలతో చేపడుతున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పునులకు ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షలు నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్ మచ్చ శ్రీను, ఏపివో శేఖర్, పంచాయతీ కార్యదర్శి రమావత్ వరియా, కుసుమ సోమిరెడ్డి, రామకృష్ణారెడ్డి, తాళ్ల రవీందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగార్జున, లింగమల్లు, చిన్న వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

హుజూర్‌నగ ర్‌టౌన్,మేజర్‌న్యూస్ః పట్టణ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ కమిషనర్ కె .శ్రీనివాస్‌రెడ్డి కోరారు.గురువారం స్వచ్ఛహీ సేవా కార్యక్ర మంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని 15,16 వార్డులలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప పాల్గొని మాట్లాడారు.స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెత్త, పిచ్చిమొక్కలను మున్సిపల్ సిబ్బంది తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు,మెప్మా ఆర్పీలు,శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరామర్శించిన రెగట్టే

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ప్రజ్ఞాపురం రామకృష్ణ తండ్రి కోటయ్య అనారోగ్యంతో నల్లగొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నల్లగొండ జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, చెరువుగట్టు మాజీ తాజా సర్పంచ్ మల్గా బాలకృష్ణ ప్రజ్ఞాపురం కోటయ్యను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులనడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు.

# చెరువుగట్టు గ్రామ ప్రజలందరిపై ఆశీస్సులు ఉండాలి

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : శ్రీను స్వామి ఆధ్వర్యంలో చెరువుగట్టు గ్రామంలో దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా గురువారం మాజీ సర్పంచ్ రమణ బాలకృష్ణమ, దాసోజు కోటి దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమాభిషేకం చేసి పూజలు నిర్వహించారు. అదేవిధంగా భవాని మాలలు వేసే భక్తులకు అవసరమైన మాలలు, దుస్తులు సమకూర్చుతూ దాతలుగా మల్గ రమణ బాలకృష్ణ, దాసోజు కోటి బిందు నిలిచారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ దేవి అమ్మవారి ఆశీస్సులు చెరువుగట్టు గ్రామ ప్రజలందరికి ఉండాలని ప్రతి ఇంటా ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. పూజలో గబ్బర్‌సింగ్, చీర లింగస్వామి పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రజాప్రభుత్వం ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని పెద్దచెరువులో గురువారం నకిరేకల్ నియోజక వర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం చెరువు అలుగుపోస్తూ ఉండడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 15 ఏండ్లుగా ఏడారిగా ఉన్న చెరువు నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజాప్రభుత్వం క్రిష్ణమ్మ పరవళ్ళు వచ్చేలా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల ఉషయ్య గౌడ్, ఐతరాజు యాదయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జెరిపోతుల భరత్‌గౌడ్, పుల్లెంల అచ్చాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన

## తహసీల్దార్ దయానందం

తుంగతుర్తి మేజర్ న్యూస్ : తుంగతుర్తి మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో పత్రిక సమావేశంలో తహసీల్దార్ దయానందం మాట్లాడుతూ భూమి పట్టాల కొరకు వచ్చిన సాదా బైనామాల దరఖాస్తులపై పరిశీలన చేస్తున్నామని తెలిపారు. గురువారం తన కార్యాలయంలో మాట్లాడుతూ 2020 నాటికి పెండింగ్‌లో ఉన్న 4,281 దరఖాస్తులతో పాటు వచ్చిన 2531 దరఖాస్తులపై పరిశీలన జరుగుతుందన్నారు. ముఖ్యంగా 2020లో తమ భూములకు పట్టాలు కానీ రైతులకు ఇటీవల జరిగిన భూభారతి సదస్సులో దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఇలా ఉంటే ప్రభుత్వ భూములకు కూడా పట్టాలు చేయాలని పేర్కొంటూ 266 మంది ద్వారా దరఖాస్తులు వచ్చాయని ఈ మేరకు వీటిని కూడా పరిశీలిస్తామని తెలిపారు.

# షేక్ బాల సైదా మృతి విషాదకరం



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు షేక్ బాల సైదా అకాల మరణం చెందిన తీవ్ర విషాదకరమని మాజీ ఎమ్మెల్యే కోదాడ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన షేక్ సైదా గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల సైదా బిఆర్ ఎస్ పార్టీలో ముఖ్య నాయకుడిగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి బాల సైదా చేసిన సేవలు మరువలేనివని వారి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్, మాజీ జడ్పిటిసి కోల ఉపేందర్, ఎల్పి రామయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, మారం సుధాకర్ రెడ్డి, కొప్పు మంగయ్య లక్ష్మీనారాయణ కోటేష్ హనుమయ్య తదితరులు పాల్గొని సంతాపం తెలియజేశారు.

### రైతు వేదిక వద్ద ప్రశాంత వాతావరణంలో

# యూరియా టోకెన్లు పంపిణీ

### పిఎసిఎస్ చైర్ పర్సన్
### నాగం జయసుధ సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని క్లస్టర్ రైతు వేదికలో చిల్పకుంట్ల, ఎర్రపహాడ్, నూతనకల్ గ్రామాలకు చెందిన రైతులకు గురువారం ప్రశాంత వాతావర ణం లో యూరియా టోకెన్ల ను పంపిణీ చేసినట్లు పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతకు ముందు అన్ని క్లస్టర్లకు చెందిన రైతులకు ఒకే దగ్గర టోకెన్లు ఇవ్వడంతో రైతులకు ఇబ్బంది ఏర్పడడంతో ఈ క్లస్టర్ విధానాన్ని అమలు చేయడం జరిగిందని, తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేటి నుండి అందించే యూరియాకు సంబంధించిన టోకెన్లను పంపిణీ చేయడం జరిగిందని, ఈ విధానంతో క్లస్టర్ పరిధిలోని రైతులు మాత్రమే రావడంతో టోకెన్ల పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ చేయడం జరిగిందని, రైతు వేదికకు వచ్చిన ప్రతి రైతుకు టోకెన్లు అందజేయడం జరిగిందని దీనితో రైతులు సంతోషం వ్యక్తం చేశారని వారు తెలిపారు. ఈ పద్ధతిలోనే మండలంలోని ఆయా క్లస్టర్ పరిధి లోని గ్రామాలకు టోకెన్లను పంపిణీ చేయనున్నట్లు రైతు వేదికకు వచ్చే రైతులు తమ వెంట పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని వచ్చి టోకెన్లు పొందగలరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు,మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి, ఎస్ఐ నాగరాజు, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బుషిగంపల జానయ్య, వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం కురుమ



మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం కురుమ తెలిపారు. కొరటికల్ గ్రామ పరిధి జోలంవారి గూడెంనకి చెందిన దేవుని శివసత్తు జోలం మల్లమ్మ అనారోగ్యం తో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతృప్తి తెలిపి తన వంతుగా రూ.10,000 ఆర్థిక సహాయంను ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట సీనియర్ నాయకులు మందుల సాయిలు, బేరి గురుపాదం, ఐతరాజు పర్వతం, గ్రామ శాఖ అధ్యక్షుడు అయితగోని శేఖర్, కంబల్ల శేఖర్, దండు యాదయ్య, శిర్గమల్ల అంజయ్య, శిర్గమల్ల యాదయ్య, శ్రీశైలం, రవి, శిర్గమల్ల హరిబాబు తదితరులు ఉన్నారు.

# వీధి విక్రయదారులకు ఆహార శుభ్రత పై శిక్షణ





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో పట్టణంలోని వీధివిక్రయదారులకు ఆహార శుభ్రతపై శిక్షణ కార్యక్రమము నిర్వహించచడం జరిగింది. ఇట్టి కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి జిల్లా మెప్మా కోఆర్డినేటర్ కె.శివాజీ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మెప్మా జిల్లా కోఆర్డినేటర్ కే.శివాజీ మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వ పథకం పిఎం స్వానిధి ఇప్పుడు లోక కళ్యాణ మేళలో భాగంగా ఆహార ఉత్పత్తులు చేస్తున్న చిరు వ్యాపారాలకు ఆహార శుభ్రత, ప్రమాణాల సంస్థ ఎస్ఎఫ్ ఎస్ఎస్ఏఐ ద్వారా చిరు వ్యాపారులకు ఆహార శుభ్రతపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి మిర్యాల పట్టణంలోని వీధి వ్యాపారులు 156 మంది హాజరు కావటం జరిగింది. ఈ కార్యక్రమంలో శిక్షణ కోఆర్డినేటర్ లచ్చిరాం మెప్మా టిఎంసి బక్కయ్య కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పట్టణంలోని వీధి వ్యాపారులు పాల్గొనడం జరిగింది.

# యాదగిరిగుట్టలో స్వాతి నక్షత్ర పూజలు

### గిరిప్రదక్షిణలో పాల్గొన్న మాజీ మంత్రి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : స్వాతి నక్షత్రం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వైకుంఠ ద్వారం వద్ద మాజీ మంత్రి హరీష్ రావు పూజలు చేసి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ తదుపరి యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి తదితరులు వేదమండపంలో శేష వస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనం చేసిన వేద పండితులు, స్వామి వారి లడ్డు ప్రసాదం, చిత్రపటాన్ని ఆలయ అధికారులు అందజేశారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి అర్చకులు విశేష పూజలు జరిపారు. గురువారం శ్రీ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో 108 కలశాలకు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శతఘటాభిషేక పూజలు నిర్వహించారు. కలశాలలోని వివిధ ఫల రసాలు, పంచామృతాలు ఫల జలములు, శుద్ధ జలంతో శ్రీ స్వామి, అమ్మవార్లను అభిషేకించారు. అంత ముందు నేడు స్వామి వారి జన్మ నక్షత్రం కావడంతో భక్తులు, స్థానికులు ఉదయాన్నే స్వామివారి గిరి ప్రదక్షిణ చేపట్టారు. అదేవిధంగా యాదగిరిగుట్ట అను బంధ పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో యధావిధిగా నిర్వహించారు. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 66,55,602.

# ఆలేరు పట్టణ కుమ్మర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం కుమ్మర సంఘం పట్టణ కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఈ ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నాయకత్వంలో జరిగాయి. జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో-కన్వీనర్ జివిలిక పల్లి సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య, గంగాధరి మహేందర్, గంగాధరి పరమేశ్వర్, గంగాధరి శ్రావణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షుడిగా కొరుటూరి ఇస్తారి, అధ్యక్షుడిగా కొరుటూరి ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా కొరుటూరి కిష్టయ్య,ప్రధాన కార్యదర్శిగా కొరుటూరి సిద్ధిలింగం, కోశాధికారిగా కొరుటూరి సత్యనారాయణలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ కుమ్మర కులస్తులు చరిత్రలోనూ, నేటి కాలంలోనూ మట్టి పనులు, శిల్పకళలతో సమాజానికి సేవలందిస్తున్నారు. యువత చదువులో, ఉద్యోగాల్లో ముందుకు రావడానికి సంఘం మార్గనిర్దేశం చేస్తోంది. కొత్తగా ఏర్పడిన కమిటీ గ్రామాలు, పట్టణాల స్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుంది. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, బడ్జెట్ ప్రయోజనాలు మన సమాజానికి చేరేలా పనిచేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి శ్రీనివాస్, పటేల్ గూడెం అధ్యక్షుడు గణేష్,శనిగరం హరీష్, కోరుటూరి నరసింహులు (పి), కోరుటూరి నరసింహులు (ఎ),కోరుటూరి నరసింహులు (ఇ), కొరుటూరి రాములు, కోరుటూరి లక్ష్మణ్, కొరుటూరి శ్రీనివాస్, భాస్కర్, కోరుటూరి చంద్రమౌళి, కొరుటూరి ఉప్పలయ్య, రాజు పాల్గొన్నారు.



# కాశ్చాయిని రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని శివా రెడ్డిగూడెం గ్రామంలో శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువా రము దుర్గ మాత కాశ్చాయిని రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కంకణదారులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి విగ్రహా ధాత ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ మాధవి, ఎరవోల శ్రీనివాస్, దొంతరమోని భగవాన్, చిలుకల సంతోష్ యాదవ్, మేకల రామక్రిష్ణ రెడ్డి, వారాల సురేందర్ రెడ్డి, చిలుకల శివ, నారి మహేష్, బింగి భాను, ఎరగోని రవీందర్, నల్ల విక్రమ్, నితిన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** గత నాలుగు రోజులుగా దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులు





ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నాలుగో వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా ఈ సంవత్సరం విగ్రహ దాత చెక్కల జంగయ్య గురువారం పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రచ్చబండ దగ్గర ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ హెూమ కార్యక్రమాల్లో కాశగోని వరలక్ష్మి యాదయ్య దంపతులు కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్‌నగర్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి నాలుగవ రోజు ప్రత్యేకంగా అలంకరించారు. కూసు మాండ పూజ అనంతరం ఉదయం హోమ కార్యక్రమాలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి, ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకు లు, వ్యాపారస్తులు, భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదం ఏర్పాటు చేశా రు. అదేవిధంగా మాల్ మార్కెట్‌లోని శ్రీ గాయత్రి పీఠం ఆధ్వర్యంలో అమ్మవారికి నాలుగో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయము ప్రత్యేక పూజా కార్యక్ర మాలు, హెూమాలు చేసినట్లు శ్రీ గాయత్రి పీఠం వ్యవస్థాపకులు, వేద బ్రాహ్మణులు శ్రీ క్రొవ్విడి సత్య సాయి బాబా శాస్త్రి తెలిపారు. తక్కలపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం పక్కన అమ్మవారిని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముద్దం రవి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు. కురుమేడు గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం దంపతులు, కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. చింతపల్లి గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాకలిశేరిపల్లి గ్రామంలో దుర్గా నవరాత్రుల సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మాచర్ల శ్రీశైలం, కమిటీ సభ్యులు, దుర్గామాత భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. గోడకొండ్ల గ్రామంలోని సాయిబాబా గుడి పక్కన దుర్గామాత మండపాన్ని ఏర్పాటు చేసి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మాల్ మార్కెట్‌లోని త్రిశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్నారు.



**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా మూడవ రోజు బుధవారం దుర్గామాత అన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో ప్రత్యేక మండపాలు నిర్మించి నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజు వివిధ రూ పాల్లో అమ్మవారిని అలంకరిస్తూ ప్రజలు తమ భక్తిని చాటుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమం దాత :మరెడ్డి యాదగిరి రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు శ్రీకాంత్, రమేష్, రాజు, శివ, చంటి, రాజు, చింటూ, ప్రవీణ, సూర్య తదితరులు పాల్గొన్నారు.



**కోదాడ :** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం గురువారం అమ్మవారు కాత్యాయిని దేవి అలంకలలో భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో పలు ఉత్సవ కమిటీల వద్ద అన్నదానాలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహం వద్ద 108 కలశాలతో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



**హుజూర్‌నగర్ టౌన్ :** పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మందిర్‌లో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం కొనగాసాయి. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు కాత్యాయని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలలో భాగంగా వాసవిమాతకి కుంకుమపూజ, లక్ష్మీగణపతి హోమం, పూర్ణాహుతి, మంగళనీరాజనం వంటి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓరుగంటి నరసింహారావు, పొలిశెట్టి లక్ష్మీనరసింహారావు, ఓరుగంటి నాగేశ్వరరావు, ఈగ కోట్వేరరావు, వంకాయల పద్మనరసింహారావు, మాశెట్టి చిరంజీవి, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, ఆరేటి వెంకటలక్ష్మీ, బూర్లె ప్రతాప్, గణేష్, దయాకర్,హరినాథ్‌బాబు, అనంతరాములు, శోభారాణి, ఇందిర , భక్తులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో పౌష్టికాహారం

## ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మెడబోయిన శివేష

మునుగోడు, మేజర్‌న్యూస్ : చిరుధాన్యాలతో పౌష్టికాహారం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ మెడబోయిన శివేష అన్నారు. గురువారం చొల్లేడు గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్లలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలనీ కోరారు. ఆరోగ్యకరమైన ఆహారాలవాట్లపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పుష్పలత, అంగన్వాడీ టీచర్లు ఎస్.అన్నపూర్ణ, పి.సంతోషి, యన్.సరిత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ దే విజయం

## మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఎప్పుడు స్థానిక ఎన్నికలు వచ్చినా టిఆర్ఎస్ అన్ని స్థానాల్లో ఘనవిజయం సాధించి తీరుతుందని మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో వీరు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఇతర నాయకుల తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తంగా ఉందని ప్రజలంతా అసలు వృత్తిగా ఉన్నారని విమర్శించారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలంతా సంతోషంగా బతుకమ్మ ఆడుకునేవారని అన్నారు. బతుకమ్మ పండుగ వస్తుందంటే ప్రతి గ్రామంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను ముమ్మరంగా చేసేవారని అన్నారు. కానీ ప్రస్తుతం మహిళలు బతుకమ్మ ఆడే బదులు యూరియా కోసం లైన్‌లో నిలబడి అవసర పడుతున్నారని అన్నారు. ఇంతటి దుస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక పండుగని ఈ పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో బతుకమ్మను తీసేసిం పెట్టడం దురదృష్టకరమని అన్నారు. యాదగిరిగుట్టలో 400 మంది ఆటో కార్మికుల నుండి దేవస్థానం వారు పన్ను బకాయిల కోసం నోటీసులు పంపడం అన్యాయమని అన్నారు. ఆటో కార్మికులు అరకుర ఆదాయంతో వారి జీవనం గడవడమే అసాధ్యమని వారి నుండి 33 లక్షలు వసూలు చేయాలని ఉద్దేశంతో నోటీసులు పంపడం సరి అయింది కాదని అన్నారు. తక్షణమే ఈ పన్ను బకాయిలను పూర్తిగా రద్దు చేయాలని లేదా స్థానిక ఎమ్మెల్యేని వ్యక్తిగతంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే రకంగా ఎర్రగుంట మండలంలోని ప్రీమియర్ ఎక్స్లోసిస్ కంపెనీలో గుర్తింపు పొందిన సంఘంగా టిఆర్ఎస్‌కెవి కార్మికుల కోసం నిరంతరం కృషి చేస్తుందని ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ ప్రీమియర్ కంపెనీ టీఆర్ఎస్ కె వి అధ్యక్షులు గుంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల కంపెనీ కార్మికుల కోసం దసరా బోనస్గా 19. 0 5% బోనస్ను ఇప్పించగలరు అని అంటే సుమారు 16 వేల రూపాయలను వారికి మేలు చేకూర్చేలా బోనస్ గా అందించిన ఘనత టిఆర్ఎస్ కివికే దక్కుతుందని అన్నారు. తమ కృషి వల్ల కార్మికులకు ఎంతో లాభం చేకూరిందని గతంలో ఎన్నడూ లేనివిధంగా వారికి న్యాయం జరిగేలా యజమాన్యంతో మాట్లాడి బోనస్ ఇప్పించగలిగామని అన్నారు ఎందుకు కార్మికులంతా టిఆర్ఎస్ కెవి ధన్యవాదాలు తెలియజేస్తూ సంతోషం ప్రకటిస్తూ అస్సద్వనాలు వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్ర వెంకటయ్య, నాయకులు గడ్డమీది రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

రామన్నపేట,మేజర్‌న్యూస్ః మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు అయిన ఈపూరి సత్యనారాయణ ఇటీవల మృతి చెందడం జరిగింది. కాగా గురువారం ఎల్బీనగర్ చింతలకుంట వాసవిశ్రీనిలయం అపార్టుమెంట్‌కు చెందిన కుటుంబాల వారు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని గురువారం అందచేశారు. కార్యక్రమంలో రచ్చ యల్లయ్య, కైరంకొండ సత్యనారాయణ, బొజ్జ వెంకటరమణ, మాజీ సర్పంచ్ పున్న నరసింహా, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు వనం పురుషోత్తం, వనం నర్సింహా పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ ఖాళీ ఉన్న దుకాణాలు కిరాయి ప్రాతిపదికన కేటాయింపు

## మాల్ వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ శ్రీపాద వేణు కుమార్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వ్యవసాయ మార్కెట్ లోని ప్రధాన మార్కెట్ రోడ్డు ముందు భాగంలో ఉన్న ఖాళీ దుకాణాలు(8) కిరాయి ప్రాతిపదికన కేటాయిస్తున్నట్లు మాల్ వెంకటేశ్వర నగర్ మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీపాద వేణు కుమార్ తెలిపారు. ఆసక్తి కలవారు వ్యవసాయ మార్కెట్ కమిటీ వెంకటేశ్వర నగర్ కార్యాలయానికి స్వయంగా వచ్చి దరఖాస్తు సమర్పించాలని ఆయన కోరారు.

# పట్టణ పరిశుభ్రతలో ప్రతీ పౌరుడి పాత్ర కీలకం



ఆలేరు, మేజర్‌న్యూస్ : కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్, జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్, యాదాద్రి భువనగిరి ఆదేశాల ప్రకారం గురువారం ఆలేరు పట్టణంలో "స్వచ్ఛతా హి సేవా-2025", "స్వచోత్సవ్ ఒక రోజు, ఒక గంట, ఒక సాత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం 4వ వార్డు పాత వి.ఆర్.కాలేజీ వెనక, 9వ వార్డు పోచమ్మ గుడి వద్ద నిర్వహించబడింది. స్థానిక అధికారులు, పారిశుద్య కార్మికులు, ఆర్.పీలు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటంలో ప్రతి పౌరుడి పాత్ర అత్యంత ముఖ్యమని, ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంచడం, వాగులు, రోడ్లు, పబ్లిక్ స్థలాలను పరిశుభ్రంగా ఉంచే నైపుణ్యం పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఉంచబడింది.

## దివిస్ లాబోరేటరీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని రామలింగంపల్లి గ్రామంలో దివిస్ లాభొరేటరీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను గురువారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వాటర్ ఫిల్టర్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షుడు కల్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, కాసుల అంజయ్య, అనిరెడ్డి జగన్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, మన్నె వెంకట్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, చింతల శ్రీశైలం, భూపాల్ రెడ్డి, గణేష్, దివిస్ సంస్థ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

## - మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని దివిస్ లాబరేటరీస్ లిమిటెడ్ సహకారంతో గురువారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం పురస్కరించుకొని పట్టణ పరిధిలోని వలిగొండ రోడ్డు నుండి జాతీయ రహదారి 65 వెంబడి చెత్త ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను తొలగించే కార్యక్రమాలను పురపాలక సంఘం దివిస్ పరిశ్రమ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివిస్ పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ మాట్లాడుతూ సుమారు 300 మంది దివిస్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు కలిసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్ధాలను తడి చెత్త,పొడి చెత్తలను ఎక్కడ పడితే అక్కడ పడేయవద్దని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్ ఎం అంజయ్య, ఈఈ రేణు కుమార్, దివిస్ ప్రతినిధులు కే.శివ ప్రసాద్, బి.కిషోర్ కుమార్ దివిస్ ఉద్యోగులు పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ భూముల సర్వేను పరిశీలించిన తహసిల్దార్

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న సీలింగ్ భూముల (ఎంజాయ్ మెంట్) సర్వేను మండల తహసిల్దార్ శ్రీనివాసరావు గురువారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులందరూ భూ విస్తీర్ణ సర్వే కోసం వచ్చిన టీముకు తమ హద్దులను సరిగ్గా చూపించి సహకరించగలరని, మీ భూమిపైన ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే నేరుగా తహసిల్దార్‌కు తెలియజేయాలని కోరారు. కుటుంబంలో తగాదాలు ఉన్నట్లయితే ఆ కుటుంబానికి సంబంధించిన మొత్తం విస్తీర్ణం హద్దులను చూపించి కుటుంబంలోని సభ్యులకు ఎంత భాగము కావాలనే వివరాలను తహసిల్దార్ కి తెలియజేసినట్లయితే మీరు కోరిన విధంగా పట్టాలు పొందే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. రైతులంతా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న భూ సమస్యకు జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి పరిష్కరిస్తున్న ఈ కార్యక్రమానికి రైతులందరూ సహకరించి పట్టాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడుతున్న మున్సిపల్ సిబ్బందికి బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్విర్ అలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పిఎసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, మాజీ కౌన్సిల ర్ భాస్కర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిర్రగూడూరు పెట్రోల్ బంక్ పునఃప్రారంభం

అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని చిర్రగూడూర్‌లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను గురువారం అడ్డగూడూర్ సింగిల్‌విండో చైర్మెన్ పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోల్, డిజీల్‌ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు చైర్మెన్ నిరంజన్‌రెడ్డి సూచించారు. అనంతరం అడ్డగూడూర్ మండల కేంద్రంలో సింగిల్ విండో చైర్మెన్ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీయ డైరెక్టర్ చిత్తలూరి సోమన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, బైరెడ్డి అశోక్‌రెడ్డి, పోగుల నర్సిరెడ్డి, వేముల భిక్షం, కడారి శ్రీశైలం, పండుగ నర్సయ్య, ఎల్లమ్మ వీరస్వామి, సంఘ సురేందర్‌రెడ్డి, అడ్వకేట్ యుగేందర్, సుధారాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన పొట్టోళ్ల శ్యామ్ గౌడ్

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో పోచమ్మ,ఈదమ్మ తల్లి నూతనంగా నిర్మించిన దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ క మిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జిల్కపల్లి అశోక్ రెడ్డి,వైస్ చైర్మన్ పాండాల రమేష్ గౌడ్,నారాయణ రెడ్డి, బాల్ రెడ్డి,వెంకటేష్,కరిషక నవీన్,సుదర్శన్ రెడ్డి,పాండాల లక్ష్మణ్ గౌడ్, రాములు, మైపాల్ రెడ్డి,వెంకటయ్య,బొట్టు శ్రీను,జానీ,రవి గౌడ్,విజయ్,దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వృత్తి విద్య కోర్స్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ శిక్షణ

నాగారం మేజర్‌న్యూస్ ః నాగారం మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ మోడల్ స్కూల్ వృత్తి విద్య విద్యార్థులు సూర్యాపేటలో ప్రముఖ నవీన బ్యూటీ పార్లర్‌లో ఇంటర్న్‌షిప్ శిక్షణ పొందుతున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బల్లూరి చంద్రబాబు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 21-09-2025 నుండి 30-09-2025 వరకు ఉంటుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికితీస్తుందన్నారు. విద్యార్థులు పుస్తకాలపై పరిమితం కాకుండా ఇలాంటి కార్యక్రమంలో శిక్షణ తీసుకున్నట్లయితే భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందవచ్చని తెలిపారు. నవీన బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు విజయలక్ష్మి విద్యార్థులకు ఫేషియల్ గోల్డెన్ ఫేషియల్ హెయిర్ స్టైల్ డ్రెస్సింగ్ లాంటి వాటిలో శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఒకేషనల్ కోఆర్డినేటర్ కిషన్, ఒకేషనల్ ట్రైనర్ తిరుమల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హమాలీలు, దడువాయిలు, స్వీపర్లకు బట్టలు పంపిణీ

## ఎమ్మెల్యే మందుల సామెల్

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో పనిచేసే హమాలీ, దడువాయి, స్వీపర్లకు, బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య అతిథిగా పాల్గొని వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీలు, దడువాయిలు, స్వీపర్లకు తెలంగాణ ప్రభుత్వం తరఫున బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో పనిచేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న సిబ్బందికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్, కమిషనర్, డైరెక్టర్లు, కమిషన్ దారులు, హమాలీలు, దడువాయిలు, స్వీపర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం సంబురాలు

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తిరుమలగిరి మున్సిపాలిటీ కమ్యూనిటీ హాల్లో పోషణ మాస సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి సిడిపిఓ శ్రీజ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తూ అనేక వ్యాధుల నుండి రక్షిస్తుందని అన్నారు. సరైన పోషకాహారం తీసుకున్నట్లయితే బిడ్డకు సరిపడా పాలు లభిస్తాయని అందరికి పోషకాహారం అందాలి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కందుకూరి మంగమ్మ, ఎండి.కైరునిసా బేగం, అంగన్‌వాడీ టీచర్లు శోభ, ప్రపులరాణి, ఫరీదా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి వినతి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం కురుమ



మునుగోడు, మేజర్‌న్యూస్ : అభివృద్ధి శిలపాలకాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరుతూ గురువారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం కురుమ ఆధ్వర్యంలో మునుగోడు ఎస్సై ఇరుగు రవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తిచేసి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించినటువంటి శిలాఫలకాలను గుర్తుతెలియని వ్యక్తులు కక్ష పూర్తిగా కావాలనే శిలాఫలకాలను ధ్వంసం చేయడం జరిగింది అని ఆరోపించారు. శిలాఫలకాలను ధ్వంసం చేసినదా వారిపై తక్షణమే తగిన విచారణ జరిపించి అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. అనంతరం గంగోరిగూడెం గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి తన వంతుగా రూ. 10,000 విరాళాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు అయితే గొని శేఖర్, ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి, మాజీ ఎంపిటిసి సీనియర్ నాయకులు పొలగోని సైదులు గౌడ్, జిల్లా నాయకులు బేరి గురుపాదం, ఐతరాజు పర్వతాలు, మాజీ గ్రామ శాఖ అయితే గోని మల్లేష్, శీర్గమల్ల అంజయ్య, యువజన నాయకులు ఐతరాజు శ్రీశైలం, రొమ్ముల రవి, ఈటీవీ రవి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పులిపలుపుల గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లీ సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు మిర్యాల వెంకటేశ్వర్లు, మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, గట్టుప్పల్ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు రాముల రమేష్, నాయకులు చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, మాజీ సర్పంచులు జాల వెంకన్న, నడింపల్లి యాదగిరి చలమల్ల వెంకట్రెడ్డి, పుట్ట శ్రీనివాస్ రెడ్డి జక్కలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాలలో యువత ప్రధాన పాత్ర పోషించాలి

### సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జె.వి చలపతిరావు




కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో గురువారం ప్రారంభం అయినాయి. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు ముందుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ జండాను ఆవిష్కరణ చేయగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు. అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వర రావు ప్రారంభోపన్యాసం చేశారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జె.వి.చలపతిరావు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ కోసం సామ్రాజ్యవాదుల మధ్య పోటీ కొనసాగుతుందన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం పేద దేశాలపై ఆధిపత్యం చాలా ఇస్తుందన్నారు. రష్యా దేశం ఉక్రెయిన్ పై దాడులను కొనసాగిస్తుందన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని సృష్టిస్తుందన్నారు. గాజా నగరాన్ని స్మశానం చేశారన్నారు. సామ్రాజ్యవాదుల మధ్య ఆధిపత్యం ప్రపంచ యుద్ధాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. దీనిని ఖండించాల్సిన భారత ప్రభుత్వం కనీసం మాట్లాడలేని స్థితిలో ఉందన్నారు. భారతదేశంలో అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రజల జీవనం భారమైపోతుందన్నారు. ప్రజల మధ్య అసమానతలు పెరిగి సమాజం దోపిడీకి గురవుతుందన్నారు. పాలిస్తున్న పాలకులు మతోన్మాదం ముసుగులో ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజలను భ్రమలో ఉంచారన్నారు. ఒకపక్క నిరుద్యోగం పెరిగిపోయి. మరోపక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ప్రజల సంక్షోభంలో ఉన్నారన్నారు. ముస్లిం మైనారిటీలపైన, కమ్యూనిస్టుల పైన, హేతువాదులపైన మతోన్మాద బిజెపి ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందన్నారు. ప్రజలను చంపేస్తామంటూ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా ఈ దేశంలో యువతీ యువకులు పోరాడాలన్నారు. ప్రగతిశీల యువజన సంఘం యువతను చైతన్యవంతులను చేసి యువజన పోరాటాలను నిర్మించాలన్నారు. భారతదేశంలో యువజన పోరాటాలు అవసరం అన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ మార్క్స్ చూపిన మార్గమే ప్రపంచ విముక్తికి, పీడత దేశాల విముక్తికి మార్గం అన్నారు. మార్క్సిజం, లెనినిజం మావో ఆలోచన విధాన వెలుగులో నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా ఈ దేశంలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా వెలుగులో యువత అనేకమంది పోరాడి తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. ప్రగతిశీల యువజన సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి ఐలయ్య మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం ఒక బలమైన నిర్మాణ శక్తిగా ఎదగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యపై, గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలపై యువజన తిరుగుబాటులను నిర్మించాలన్నారు. ప్రగతిశీల యువజన సంఘం సమాజ మార్పులో క్రియాశీలకమైన పాత్ర పోషించుటకై సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేసుకుని గ్రామ గ్రామాన అన్ని జిల్లాలలో బిగిపిడికిలి జెండాను ఎగరవేయాలన్నారు. ప్రజా చైతన్య వేదిక నాయకులు రాయపూడి చిన్ని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల సత్యం, గొర్రెపాటి రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బేజాడి కుమార్, పర్శిక రవి, ఎం సిద్దేశ్వర్, రాష్ట్ర కోశాధికారి ధరావత్ రవి, జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రవి, మోతిలాల్, బి.వి.చారి, సిద్ధులు, సిద్దేశ్వర్, ఉమాశంకర్, మనోహర్, చింతా నరసింహారావు, తిరుపతి, బట్టు చైతన్య, వెంకటస్వామి, ధర్మేందర్ పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించాలి

### పగడాల లింగయ్య

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించి ప్రభుత్వ నూతన కార్యాలయాలు ఏర్పాటు చేయాలని పిఎసిఎస్ డైరెక్టర్ పగడాల లింగయ్య అన్నారు. గురువారం వారు పలు పాత భవనాలను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డు, రైతు బజార్ ఏర్పాటు చేసి మర్రిగూడలో అండర్ డ్రైనేజీ సిస్టం తీసుకురావాలన్నారు. మర్రిగూడ రోడ్డును వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో షర్ఫుద్దీన్, కొలుకులపల్లి యాదయ్య, దేవరకొండ సత్తయ్య తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ అభియాన్ కార్యక్రమం





నూతనకల్, మేజర్‌న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం అభియాన్ కార్యక్రమంను మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లిఖిత్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారిని, ఈఎన్టి, నేత్ర, రక్తపోటు, మధుమేహం, దంత, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు, రక్త హీనత, టీబీ, ప్రత్యేక నిపుణులతో పరీక్షలు, మాతా శిశు సంరక్షణ, స్థానికంగా లభించే పౌష్టికాహార విషయాలను తెలియపరచడం కొరకే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ సేవలు ఆరోగ్య శాఖ, మాతా శిశు సంక్షేమ శాఖ ద్వారా లబ్ధిదారులకు అందే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. తదుపరి స్పెషలిస్ట్ డాక్టర్ సువైబా జాకీర్ (చర్మవ్యాధి నిపుణురాలు) ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి చరణ్ నాయక్, సూపర్ వైజర్ చిన్ని, మౌనిక, జ్యోతి, అనూహ్య, పుష్ప, సీతారాం రెడ్డి, ఆనంద్ గౌడ్, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వే బ్రిడ్జి తూకంలో మోసాలు

### రైతుల ఆందోళన

మోత్కూర్, మేజర్‌న్యూస్ : వే బ్రిడ్జి నిర్వాహకులు ధాన్యం తూకం వేయడంలో వ్యత్యాసం చూపిస్తూ రైతుల ధాన్యాన్ని కాజేస్తున్నారని గురువారం రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని అనాజిపురం గ్రామంలో వే బ్రిడ్జి కాంటాలో జరుగుతున్న అవకతవకలపై రైతులు నిర్వాహకులను నిలదీశారు. దీంతో నిర్వాహకులు పొంతనలేని సమాధానాలు ఇస్తూ అక్కడి నుంచి పరారయ్యారని రైతులు తెలిపారు. ఆగ్రహానికి గురైన రైతులు కాంటాకు తాళాలు వేసి ధర్నా నిర్వహించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనాజిపురం గ్రామానికి చెందిన రైతు సంతోష్ రెడ్డి రెండు ట్రాక్టర్లల్లో 98 క్వింటాల ధాన్యాన్ని అంతటి నర్సయ్య నిర్వహిస్తున్న వే బ్రిడ్జి కాంట కేంద్రానికి తరలించి విక్రయించినట్లు, తూకంలో తేడా వచ్చిందని అనుమానం వచ్చిన సంతోష్ రెడ్డి వేరే వే బ్రిడ్జి దగ్గర తూకం వేయించగా క్వింటా 40 కిలోల తేడా బయటపడిందని, తాను రెండు ట్రాక్టర్ల ధాన్యం విక్రయించానని, రెండు క్వింటాల 80 కిలోల ధాన్యం తేడా వచ్చిందని వాపోయారు. దీంతో రైతులు తమకు కూడా అన్యాయం జరిగిందని ఆందోళన నిర్వహించారు. అంతేకాకుండా వేవింగ్ మిషన్ కోసం ఒక బిల్లుకు వంద రూపాయలు, గుమస్తా ఖర్చుల పేరుతో మరో రెండు వందల రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. వందకు రెండు రూపాయల కమిషన్ కట్ చేసుకున్న నెలలు గడిచిన ధాన్యం సొమ్ము ఇవ్వడం లేదన్నారు. అధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటయ్య, సంతోష్, శ్రీశైలం, పద్మారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, సత్యనారాయణ, వెంకన్న, శంకరయ్య, శ్రీను పాల్గొన్నారు.



# పేదింటిలో మెరిసిన ఆణిముత్యం..!

## పారిశుద్ధ్య కార్మికురాలి కుమారుడికి ఎంబీబీఎస్ సీటు..!

### కడు పేదరికాన్ని లెక్కచేయకుండా కఠోర సాధన





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించాడు ఒక యువకుడు. పట్టుదల, క్రమశిక్షణతో కష్టపడి చదివితే విజయం సాధించ వచ్చునని చూపించారు. మర్రిగూడ మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన ఈద గిరి ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నీట్ ఫలితాల్లో కాళోజీ నారాయణరావు హెల్త్ సైన్స్ యూనివర్సిటీ పరిధిలో టిఆర్ఆర్ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. వారిది దారిద్రరేఖకు దిగువన ఉన్న కుటుంబం. రేక్కాడితే గాని డొక్కాడని కడు పేదరికం. తల్లి ఈద నర్సమ్మ మర్రిగూడ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్నారు. తండ్రి నరసింహ అనారోగ్యంతో బాధపడి అకాల మరణం చెందారు. తల్లి పారిశుద్ధ్య పని చేస్తేనే ఇల్లు గడుస్తుంది. తల్లి కష్టాన్ని చిన్నప్పటినుండి చూస్తున్న ఆ కుమారుడు మొదటి నుండి చదువులో చురుకుగా ఉండి తన లక్షసా ధన వైపు అడుగులు వేయడం ప్రారంభించారు. ఎంసెట్ ఫలితాల్లో 3660 ర్యాంకు, నీట్ ఫలితాల్లో 377 ర్యాంకు సాధించి కష్టపడితే విజ యం దాసోహం అవుతుందని నిరూపించారు. మర్రిగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నప్పుడు అప్పటి ఉపాధ్యాయుడు రత్నాకర్ ఎంతో ప్రోత్సహించేవారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు. సూర్యాపేట జిల్లా చివ్వెంల గురుకుల పాఠశాల లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. తన డ్రీమ్ న్యూరో సర్జన్ పూర్తి చేసి పేద ప్రజలకు వైద్యం అందించాలనే కోరిక ఉన్నట్లు ఈద గిరి తెలిపారు. సీటు సాధించడంతో అతని కుటుంబ సభ్యులు, బంధువులు ఆ విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. మనం కూడ అతని భవిష్యత్తు బాగుండాలని ఆల్ ది బెస్ట్ చెబుదాం.

### భార్యను హత్య చేసిన కేసులో

# భర్తకు జీవిత ఖైదు

### సహకరించిన కుటుంబ సభ్యులకు 2 సంవత్సరాల 6 నెలలు జైలు జరిమాన

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

***నల్గొండ జిల్లా బ్యూరో***

తిప్పర్తి మండలం మామిడాల గ్రామానికి చెందిన కోదాటి శ్రీను తండ్రి రాములు, మిర్యాలగూడ మండలం బదలాపురం గ్రామానికి చెందిన మృతురాలు కొదాటి వాణితో గత 6 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరు వివాహం జరిగిన కొంత కాలం నుంచి భార్య భర్తల మధ్య విభేధాలు చోటు చేసుకొని మృతురాలు వాణి తల్లితండ్రుల వద్దకు వెళ్ళి జీవనం సాగిస్తున్న క్రమంలో పెద్ద మనషుల మధ్యలో పంచాయతీ రాజి కుదుర్చుకుని మంచిగా చూసుకుంటానని నమ్మించి మృతురాలు కోదాటి వాణిని మామిడాలకు తీసుకొనివచ్చి మళ్ళీ అదే విధంగా ప్రవర్తిస్తూ నిందితులు భర్త శ్రీను, కుటుంబ సభ్యులు మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తూ డిసెంబర్ 2024న రాత్రి సమయంలో ఘర్షణకు పాల్పడి తోలు బెల్ట్‌తో గొంతు నులిమి హత్య చేశారు. ఈ విషయంలో మృతురాలు తల్లి పిర్యాదు మేరకు తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో ఏ-1 కోదాటి శ్రీను, ఏ-2 కోదాటి కన్నమ్మ, ఏ-3 కోదాటి రాములు, ఏ-4 కోదాటి నాగరాజు, ఏ-5 కోదాటి మౌనికల పై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించి సరైన ఆధారాలతో కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు చేయగా గురువారం 3వ అడిషనల్ జడ్జి డి.దుర్గాప్రసాద్, ఫ్యామిలీ కోర్టు విచారణ అనంతరం నిందితులు ఏ-1 నుండి ఏ-5 దోషులుగా నిర్ధారించి తీర్పు చెప్పారు. నిందితుడు ఏ-1 కోదాటి శ్రీనుకి జీవిత ఖైదు, రూ.20,000 జరిమానా విధించారు. ఏ-2 నుండి ఏ-5 నిందితుల వరకు 2 సంవత్సరాల 6 నెలల జైలు, ఒక్కొక్కరికి 5000 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఇట్టి కేసులో సరైన ఆధారాలు సేకరించి నిందితులకు శిక్ష పడే విధంగా నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో కృషి చేసిన ఇన్వెస్టిగేషన్ అధికారులు శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, (ప్రస్తుతం హాలియా) యస్.ఐ సాయి ప్రశాంత్, తిప్పర్తి ఎస్ఐ శంకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.జవహర్ లాల్, సిడిఓ కిరణ్ కుమార్, కోర్టు లైజెనింగ్ అధికారులు నరేందర్, మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# జోరుగా కల్తీ లిక్కర్

### - బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా సరఫరా...!

### - అనారోగ్యం పాలవుతున్న మందుబాబులు...!



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలో కల్తీ లిక్కర్ జోరందుకుంది. దసరా పండగ దగ్గర పడడంతో దొరికిందె అవకాశంగా కల్తీ లిక్కర్ అమ్ముతూ జనాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కేటుగాళ్లు బ్రాండెడ్ కంపెనీ మాదిరిగా ఫేక్ లేబుల్ వేసి ఆరోగ్యం పాడుచేసే ప్రమాదకరమైన మద్యం తయారు చేసి అమ్ముతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వివిధ రసాయనాలతో కలిపి చౌకగా తయారు చేస్తారు. దీని వల్ల అనేక మందికి ప్రాణహాని, కిడ్నీ సమస్యలు, మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతోందని నిపుణులు హెచ్చరించిన బెల్ట్ షాపులను పెంచి ప్రోత్సహిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. లిక్కర్ మూసుకులో ఉన్న దళారులు. బెల్ట్ షాపులకు అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ లక్షల రూపాయలు అడ్డంగా సంపాదిస్తూ జనాల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మూడు సంవత్సరాల క్రితం మర్రిగూడ మండలంలో కల్తీ లిక్కర్ తాగి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ఎమర్జెన్సీ కోసం హైదరాబాద్ వెళ్లే లోపు మరణాలు సంభవించిన దాఖలాలు ఉన్నాయి. బెల్ట్ షాపులలో అన్ని రకాల బ్రాండ్‌ను మైంటైన్ చేస్తూ కనిపించని ఒక చీకటి సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారు. మర్రిగూడ మండలం నుండి ఇతర మండలాలకు ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు బస్తాల నిండుగా కాటన్ బ్యాగులతో బైకు, ఆటోలలో సరుకు జోరుగా తరలి వెళుంది. ఎక్కడ పోలీసులు ఛేదించి పట్టుకుంటారన్న భయంతో ఓవర్ స్పీడ్ మెయిన్టైన్ చేస్తూ వెళ్తున్న పరిస్థితి నెలకొంది.

# రైతులందరూ పంట నమోదును చేయించు కోవాలి

### నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామ పరిధిలోని పంట పొలాలను నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి. శ్రవణ్ కుమార్ సందర్శించినారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారులు అందరు తమ క్లస్టర్ పరిధిలోని రైతుల పంటల వివరాలు, పంట నమోదు త్వరగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మధు, శ్రీలత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నెల నెల వేతనాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకి వినతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : గత రెండు నెలల నుంచి ఉపాధి హామీ సిబ్బందికి వేతనాలు రానందున రాక తీవ్ర ఇబ్బందులూ పడి కుటుంబం గడపటం కష్టంగా మారిన నేపథ్యంలో గురువారం మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డికి మునుగోడు మండలం ఉపాధి హామీ సిబ్బంది వినతి పత్రం అందజేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి ఉపాధి హామీ సిబ్బంది సమస్యలను త్వరలో పరిష్కారం చేస్తానని, సంబంధిత శాఖ మంత్రివర్యులు అధికారులతో మాట్లాడి వీలైంత త్వరగా వేతనాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో మునుగోడు ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ జీడిమడ్ల మల్లేష్, టెక్నికల్ అసిస్టెంట్లు ఇండ్ల నాగరాజు, నవనీత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి ఆర్థిక సహాయం అందచేత

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండలంలోని జానలదిన్నె గ్రామపంచాయతీ పరిధిలో కార్పెంటర్ వృత్తి నిర్వహించే కేశవరపు శ్రీనివాస్ గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడికాలు కోల్పోవడం జరిగింది. కాగా గురువారం బిఆర్ఎస్ నియోజక వర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ దాతలు ముందుకు శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో తక్కెళ్ల నాగార్జున,జీలకర్ర రామస్వామి, సారెడ్డి సుబ్బారెడ్డి, ఒగ్గు రవి పాల్గొన్నారు.

